విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 17 మే 2025 8 పేజీలు

మహోద్యమ నిర్మాణాలకు తిరుపతి మహాసభలు నాంది కావాలి

ఏఐవైఎఫ్ మహాసభల అధ్యక్షోపన్యాసంలో యవతకు డాక్టర్ కె.నారాయణ ఉద్బోధ

రాజ్యాంగ రక్షకులు మీరే

రాజ్యాంగం గురించి ఏ మాత్రం అవగాహనలేని, గౌరవంలేని శక్తులు ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నాయని, రాజ్యాంగ పవిత్రతకు ప్రమాదం వాటిల్లుతున్న నేపథ్యంలో నేటి యువత అప్రమత్తం కావాల్సిన తరుణం ఆసన్నమైందని సీపీఐ జాతీయ కార్యదర్శి, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)17వ జాతీయ మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అన్నారు. ఏఐవైఎఫ్ మహాసభలు సందర్భంగా శుక్రవారం నాడు తిరుపతిలోని కామ్రేడ్ కనం రాజేంద్రన్ హాలు (కచ్ఛపి ఆడిటోరియం)లో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. నారాయణ ఆహ్వానసంఘం తరపున అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఆర్ఎస్ఎస్ ప్రేరేపిత బీజేపీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు అవమానాలను ఎదుర్కొంటున్నాయని, గవర్నర్ల అధికారాల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలను రాష్ట్రపతి సైతం ఖండిరచిన తీరు చూస్తుంటే, రాజ్యాంగానికి ముప్పు పతాకస్థాయికి చేరిందని అర్థమవుతున్నదని, ఈ పరిణామాల పట్ల యువత అప్రమత్తం కావాలని కోరారు.

– వార్త మెయిన్ పేజీలో

టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు

పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు: జిల్లాలో నిర్వహించనున్న 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ ఇంటర్ , పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 19 తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని, ఈ పరీక్షలో ప్రతిరోజు ఉదయం 9.30 గం. ల నుండి మ. 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలకు 36 పరీక్షా కేంద్రాలలో 8,765 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. అడ్వాన్స్ ఓపెన్ స్కూల్ ఇంటర్, 10 వ తరగతి పరీక్షలు ఉ. 9.30 గం.ల నుండి మ. 12.30 గం. ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అడ్వాన్స్ ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు 9 పరీక్షా కేంద్రాలలో 2,182 మంది విద్యార్థులు, 10 వ తరగతి అడ్వాన్స్ పరీక్షలకు 12 పరీక్షా కేంద్రాలలో 670 మంది విద్యార్థులు హాజరావుతారని తెలిపారు. పరీక్షా సమయంలో పటిష్టమైన బందోబస్త్ నిర్వహించాలని పోలీస్ అధికారులను, ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, రవాణా ఏర్పాట్లు చేయాలనీ ఆర్ టి సి అధికారులను ఆదేశించారు.

ముక్కంటి సేవలో ఇస్రో చైర్మన్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి:

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

టిడిపి ఐరాల మండల అధ్యక్షుడిగా గంగారపు హరిబాబు నాయుడు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం టిడిపి మండల అధ్యక్షులుగా గంగారపు హరిబాబు నాయుడును పార్టీ అధిష్టానం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. టిడిపి అధినాయకులు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పూతలపట్టు శాసనసభ్యులు జిల్లా అధిష్టాన వర్గం నాయకులు అందరి ఆశీస్సుల తో గంగారపు హరిబాబు నాయుడును మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. పార్టీ అధిష్టానం తనకు ఈ పదవి అప్పగించినందుకు నా వంతు పార్టీకి కష్టపడి పని చేస్తానని తెలిపారు. మండలంలో అన్న అని పిలిస్తే పలికే నాయకుడు హరి బాబు నాయుడు అని మండలంలోని ప్రజలు నాయకులు తెలిపారు. హరిబాబు నాయుడు ప్రజలకు నాయకులకు అందరికీ తనకు ఈ పదవులు అప్పగించిన నాయకుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై.జె.పి టౌన్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా పేద వృద్ధులు కు ప్రతి నెల ఇచ్చే ఫల సరుకులు సుపంపిణీ చేయడం జరిగింది. వై.జె.పి లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్. ఆర్.వి.రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలన్నారు. సేవాతోనే సంతృప్తి అని పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గోపినాథ్ రెడ్డి మురళి నాయుడు, మురళి రాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు మహిళా రైతు మృతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ పరిధిలోని రామలింగా పురం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన వసంత నిర్మల(39) అనే మహిళా రైతు గురువారం వడదెబ్బకు మృతి చెందింది. తీవ్రమైన ఎండలో పొలం పని చేయడంతో ఆమె వడదెబ్బకు గురైనట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

డెంగీని పారదోలదాం

విశాలాంధ్ర-గంగవరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యులు జె.శ్రీనివాసులు, డాక్టర్ లహరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైద్యులు డెంగీ జ్వరం మూడు రకాలుగా బయటపడవచ్చు డెంగీ జ్వరం, డెంగ్యూ హేమరేజ్ జ్వరం డెంగీ షాక్ సిండ్రోమ్ తెలిపారు. దోమకాటు తరువాత మూడు రోజుల నుండి 14 రోజులలో డెంగీ వ్యాధి రావచ్చును అని తెలిపారు. ఇది నివారించాలంటే ఇంటి లోపల, ఆవరణంలో ఎక్కడ మూత లేకుండా కొద్దిగా నీళ్లు కూడా నిల్వకూడదని అలాగే ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు పెట్టాలని వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారబోసి పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలి అలాగే నీటి గుంటలు చెరువులు బావులు మొదలగు వాటిలో ప్రభుత్వ యంత్రాంగంతో గంబూజియా చేపలను వేయించుకోవాలని అలాగే జ్వరం అని అనుమానం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చి వైద్యుల సలహాలను తీసుకోవాలని తెలిపారు. వీరి వెంట వైద్య సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టిడిపి కే సాధ్యం: ఎమ్మెల్యే విజయశ్రీ

విశాలాంధ్ర-ఓజిలి: రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి సాధ్యమని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ శ్రీ, సూళ్లూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తెలియజేశారు. పల్లె నిద్రలో భాగంగా కుర గొండ గ్రామంలో సుమారు కోటి రూపాయల నిధులతో జలజీవన్ మిషన్, సిసి రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వారు కురగొండ పంచాయతీలో ఏర్పాటుచేసిన ప్రజా వేదికలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెలవల విజయ్ శ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోటి రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ పంచాయతీలో టిడిపి నాయకులు డాక్టర్ అంకయ్య చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, కురగొండ పంచాయతీని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నారని వారు తెలియజేశారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాలు జూన్ నెలలో మన కూటమి ప్రభుత్వం చేపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, టిడిపి నాయకులు డాక్టర్ ధర అంకయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిరంజన్, గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, కంకణాల సత్య వర ప్రసాద్ నాయుడు, ఎద్దుల ధనంజయ రెడ్డి, కనుమూరు గోపాల్ రెడ్డి, తిరుపతి జిల్లా బీసీ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య, పెళ్లకూరు మండలం టిడిపి కన్వీనర్ సంచు కృష్ణయ్య యాదవ్, కాటూరి కోటేశ్వరరావు, సుబ్రమణ్యం రాజు, భీమవరం ఉదయ్, పర్రి వెంకటరమణయ్య, మన్మధరావు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గూడూరు: జాతీయ డెంగి దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గూడూరు లోని పూల తోట, తూర్పు వీధి ప్రాంతంలో డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండోసారి గురి తప్పకూడదు

ఎం ఈ ఓ 2 ఆవల ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఇటీవల ఏప్రిల్ మాసంలో జరిగిన పదో తరగతి పరీక్షలలో ఫెయిలైన విద్యార్థుల కోసం మరో అవకాశం కోసం విద్యాశాఖ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాటు చేసిందని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కె రమణయ్య ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు కు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ తరగతులను విద్యాశాఖ అధికారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రెండవసారి వ్రాసుకునుటకు ప్రభుత్వం అవకాశం కల్పించింది రెండోసారి విద్యార్థుల గురి తప్పకూడదని జాగ్రత్తగా పరీక్షలకు సిద్ధపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన షెడ్యూల్ కూడా ప్రకటించిందన్నారు .మే 19 నుంచి 28వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పరీక్షలకు సిద్ధపాటు కలిగి ఉండాలన్నారు.

సాధారణ మండల సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల 20వ తేదీ మంగళవారము ఉదయం 10:30 నుండి సాధారణ సర్వసభ్య సమావేశము జరుపుతున్నట్లు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేంద్ర బాలాజీ తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని తెలియజేయడమైనది. సంబంధిత అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఫైల్ల రూపంలో తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ విషయాన్ని పత్రికాముఖంగాను నోటీసు రూపంలోనూ సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, తద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.

పూతలపట్టు టిడిపి అధ్యక్షులుగా దొరబాబు చౌదరి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండల టిడిపి అభ్యర్థులుగా దొరబాబు చౌదరి నియమి తులయ్యారు. ఆరేళ్ల కన్నా ఎక్కువ కాలం మండల అధ్యక్షులుగా ఉన్న వారిని మార్చా లని ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుం ది. ఈ మేరకు చిత్తూరు లోని టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పూతలపట్టు టిడిపి అధ్యక్షుడిగా దొరబాబు చౌదరిని మరోకసారి ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది. దొరబాబు చౌదరి ఇంకా అనేక పదవులు రాష్ట్రంలోనూ జాతీయ స్థాయిలను పదవులు తీసుకోవాలని మండల ప్రజలు నాయకులు కోరారు.

డెంగీ పై అవగాహన కార్యక్రమము

విశాలాంధ్ర-చంద్రగిరి: జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రగిరిలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దోమల ద్వారా వచ్చే అన్ని రకాల జ్వరాలతో పాటుగా పగటిపూట కుట్టే ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ ద్వారా డెంగ్యూ జ్వరము టైప్ -1 టైప్ -2 గా ఇండియాలో ఉన్నాయని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. టైప్ -1 వచ్చినప్పుడు అధిక జ్వరం రావడం తలనొప్పి, వాంతులు కీళ్ల నొప్పులు , శరీరంపై దద్దుర్లు కూడా వస్తాయని తెలిపారు. టైప్ -2 లో జ్వరం విపరీతమైన తలనొప్పి ఒళ్ళు నొప్పులు వాంతులు కడుపునొప్పి, తీవ్రతను బట్టి రక్తస్రావము, కోమాలోకి వెళ్లడంజరుగుదని తెలిపారు. కావున డెంగ్యూ జ్వరము వచ్చిన తర్వాత వైద్యం కోసం పరిగెత్తకుండా రాకముందే తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నివారించుకోవచ్చునని వారు తెలిపారు.

నివారణ చర్యలు: ఇంటి లోపల తొట్లు డ్రమ్ములు ట్యాంకుల్లో నీటిని వారానికి ఒకసారి నిలువ లేకుండా శుభ్రపరచుకోవాలి అలాగే మూతలు ఉంచుకోవాలి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, కొబ్బరి చిప్పలు ప్లాస్టిక్ కప్పులు విరిగిపోయిన బకెట్లు డ్రమ్ములు, టైర్లు తొలగించాలన్నారు. రాత్రి సమయాలలో దోమతెరలు వాడాలని పిల్లల పట్ల మూఢనమ్మకాలతో మంత్రాలు, తాయత్తులు అంటూ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రక్త పరీక్షలు చేయించుకుని వైద్యం తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యుగంధర్, డాక్టర్. రేవతి డాక్టర్. సౌమ్య ప్రియ మరియు జూనియర్ డాక్టర్లు ముని లక్ష్మి వెంకుశ, నిత్య, లిఖిత, శ్వేత హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.టాటాబాయి సూపర్వైజర్లు ఎం.ప్రమీల ఎన్.నారాయణ రాజు ఏఎన్ఎంలు సుబ్బలక్ష్మి శశిరేఖ, గిరిజ పాల్గొన్నారు.

పోలియో నివారణే లక్ష్యం

రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు అప్పుడే పుట్టిన నవ శిశువులను కప్పేందుకు ఉపయోగపడే క్యాప్ టవల్స్‌ను అందచేశారు. ఈ కార్యక్రమానికి దాత, రోటరీ క్లబ్ అధ్యక్షులు బండి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ చేసే అతిపెద్ద సేవ కార్యక్రమం ప్రపంచంలో పోలియో లేకుండా చేయటం లక్ష్యం అని తెలిపారు. అందులో భాగం గానే ఈ కార్యక్రమం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్, పివి కృష్ణయ్య, బొల్లు రాంప్రసాద్, రవీంద్ర రెడ్డి, తాళంకి సురేష్, పువ్వాడ వెంకటేశ్వర్లు, బలరామ్ రెడ్డి, హెడ్ నర్స్ గౌరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గురువర్మ కుటుంబానికి మాజీ డిప్యూటీ సీఎం పరామర్శ

విశాలాంధ్ర-కార్వేటినగరం: వైద్య సిబ్బంది గురువర్మ(52) గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కార్వేటినగరానికి చేరుకుని గురువర్మ మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే గురువర్మకు నివాళ్లు అర్పించిన వారిలో ఎంపీపీ లతబాలాజీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు దేవకీ లోకనాథరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం. ప్రభాకర్రెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ. ఉప సర్పంచ్ శేషాద్రి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు. విశ్రాంతి జిల్లా ఇమ్యునైజేషన్ వైద్యాధికారి డాక్టర్ రవిరాజు, పలువురు వైద్య సిబ్బంది ఉన్నారు.

గేట్‌లో పవన్ కుమార్ సత్తా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతిష్ఠాత్మక గేట్ - 2025 పరీక్షల్లో శ్రీకాళహస్తికి చెందిన చుక్కల సుబ్బారావు కుమారుడు చుక్కల పవన్ కుమార్ సత్తా చాటాడు. దేశవ్యాప్తంగా ఇంజ నీరింగ్ విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ ఉండే గేట్ పరీక్షల్లో చుక్కల పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం విశేషం. గేట్ లో పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించడానికీ, నెలకు రూ.10 వేలు చొప్పున జాతీయ ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధించాడు. పవన్ కుమార్ మదనపల్లిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు.

ఆగి ఉన్న లారీని ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

విశాలాంధ్ర-చంద్రగిరి: పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలం రాహుల్ పంజాబీ దాబా సమీపంలో ఆగి ఉన్న లారీని బుల్లెట్ ద్విచక్ర వాహనదారుడు వెనకవైపు బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర రక్త గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడుకు చెందిన ప్రసన్న ఎ (22) రేణిగుంటలో ఓ ప్రైవేట్ కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నాడు. రేణిగుంట నుండి తన బుల్లెట్ ద్విచక్ర వాహనంలో కాట్పాడికి బయలుదేరగా మార్గమధ్యమం చంద్రగిరి మండలం జాతీయ రహదారి రాహుల్ దాబా సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక వైపు బలంగా ఢీకొనడం తో తలకు తీవ్ర రక్త గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ లారీ తో సహా అక్కడ నుండి పరారై వెళ్ళాడు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి మృతుడు ప్రసన్న అన్న బాలాజీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిస్సహాయ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి తన తండ్రి అనారోగ్యం బారిన పడ్డారని పక్షవాతం వచ్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు జనసేన నాయకుల ద్వారా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుతకు తెలిపారు. స్పందించిన ఆమె పార్టీ తరఫున రూ15వేలు, స్నేహితుల ద్వారా వచ్చిన రూ.16వేలు మొత్తం 31 వేలును శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. వారు కోట వినుతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి

పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి గతంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమాన్ని రైతులకు చేర్చి అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం చంద్రబాబు లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. సబ్సిడీపై ఇస్తున్న పశువుల దాణాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే 50 కిలోల పశు వుల దాణా బ్యాగు సబ్సిడీ పోను 555 రూపాయలు రైతులు చెల్లించాలని వెటర్నరీ శాఖ ఏడిపి గోవింద భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామస్వామి వెటర్నరీ డాక్టర్లు దయాకర్, పార్తీబన్, వ్యవసాయ శాఖ ఏఈఓ మురళి, టిడిపి నాయకులు యుగం ధర్ రెడ్డి, మురళి (చికెన్ చిన్న) వెంకటరమణ, పీఎస్ రాజు, జడేరిబాబు, జనసేన నాయకులు బాల మురళీకృష్ణ, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ,సభ్యులు అడ్వకేట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు స్థానిక డీఎస్పీ నరసింహమూర్తి సూచనలతో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపు నిచ్చారు. అలాగే వర్క్ ఫ్రం హోం అంటూ కొందరు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికీ తెలియజేయరాదన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అపరిచితుల చేతికి ఫోన్లు ఇవ్వద్దని, దానివలన ఫోన్లను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలు ప్రతి ఒక్కరూ గమనించి అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.

టీడీపీ నేతకు పరామర్శ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడుకు చెందిన సీనియర్ టీడీపీ నేత చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యంను శుక్రవారం ఆ పార్టీ నేతలు పరామర్శించారు. చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. బాలసుబ్రహ్మణ్యం త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, డా.జి.దశరథాచారి, వన్నియకుల మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, పేట బాలాజీ రెడ్డి, దొరైరాజ్ రెడ్డి, వజ్రం కిషోర్, భాస్కర్ ముదిరాజ్, నాగరాజు, అయ్యప్ప, వెంకీ, భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయితీ పీహెచ్సీ పరిధిలోని ఆరోగ్య సిబ్బంది ద్వారా జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవాన్ని పంచాయితీ కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా డెంగ్యూను జయించండి, పరిసరా లను పరిశుభ్రంగా ఉంచండి, నీటి తొట్టెలపై మూతలు ఉంచండి, అని నినాదాలు చేస్తూ పంచాయతీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ కుమార్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నియంత్రణ జాతీయ కార్యక్రమంలో భాగంగా కొనసాగుతు న్నదని డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా చర్యలు తీసుకుంటున్నారని ప్రజలంద రూ దీన్ని అవగాహన చేసుకుని మసులుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ మాట్లాడుతూ మురికి నీరు నిల్వలను తొలగించడం, నీటి డబ్బాలపై మూతలు ఉంచడం వంటి చిన్న చర్యలే డెంగ్యూ నియంత్రణకు కీలకమని దోమతెరలు వాడాలని,వేపాకు పొగ వేసుకోవాలని, పగటిపూట దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారానికి ఒకసారి అయినా డ్రైడే ను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి ఎల్ టి హరి స్టాఫ్ నర్సులు రెడ్డమ్మ ప్రసన్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పలమనేరులో డెంగీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని పాత పేట యుపిహెచ్సి సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఆరోగ్య సిబ్బంది ఈ దోమల ద్వారా వచ్చు వ్యాధుల నివారించుటలో చిత్తశుద్ధిగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జయశంకర్ మాట్లాడుతూ డెంగ్యూ సరైన సమయంలో రోగ నిర్ధారణ జరగకపోతే మరణాలకు దారితీస్తుందన్నారు. దోమలు పెరుగుదల అరికట్టే విధానం, డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర వాటిపై వివరించారు. దోమకాటు వద్దు-దోమతెరలు ముద్దు, పరిసరాల శుభ్రతే-ఆరోగ్యానికి తొలిమెట్టు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సుజాత జయంతి కృష్ణవేణి అరుణ, ఆశలు భార్గవి వైలెట్ గీత తదితరులు పాల్గొన్నారు.

డెంగీ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండండి: డాక్టర్ సంధ్య

విశాలాంధ్ర-గుడిపాల: డెంగీ జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుడిపాల పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ సంధ్య పిలుపు నిచ్చారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా శుక్ర వారం ఆమె అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డెంగీ జ్వరం ప్రధానంగా ఆడ ఏడీస్ దోమలు కాటుతో వ్యాపిస్తుంది. వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా దోమల సంఖ్య పెరిగి, డెంగీ కేసులు ఎక్కువవుతున్నాయి అని అన్నారు, డెంగ్యూ లక్షణాలుగా తలనొప్పి, దద్దుర్లు, కండరాలు మరియు కీళ్ల నొప్పులు ఉంటాయని తెలిపారు. సమీపంలో నీటి నిల్వలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. డెంగీ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని డాక్టర్ సంధ్య హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RAMURTHY VIMALA NAIDU, W/o Rammurthy Krishnam Naidu, Date of Birth: 25-12-1978, aged 47 years, residing at Door No. 6-112, Radio Room Street, Kollamitta, Sullurupeta Town & Mandal, Tirupati District, Andhra Pradesh - 524 121, would henceforth be known as "RAVILLA VIMALA, W/o Rammurthy Krishnam Naidu".

యువతలో చైతన్యం రగలాలి

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల్లో వక్తల ఉద్ఘాటన

అట్టహాసంగా
ఏఐవైఎఫ్ మహాసభ

- 24 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరు
- ఆకట్టుకున్న విప్లవ గేయాలు, చిన్నారుల నృత్య ప్రదర్శన
- రెడ్ షర్ట్ వాలంటీర్ల సేవలు అభినందనీయం
- మెడికల్ క్యాంప్ ఏర్పాటు

డెంగీ పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-సత్యవేడు: డెంగీ పట్ల అప్రమత్తంగా లేకపోతే అది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు. శుక్రవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం పురస్కరించుకొని వ్యాధి నివారణ పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రధానంగా ఏడిస్ దోమలు పగటిపూట కొట్టడం వల్ల డెంగీ వ్యాధి వస్తుంది అన్నారు. ముఖ్యంగా అధిక జ్వరం,తీవ్రమైన తలనొప్పి చర్మంపై దద్దర్లు, ముక్కు చిగుర్ల నుంచి రక్తస్రావం వంటివి డెంగీ లక్షణాలుగా పేర్కొన వచ్చునన్నారు. డెంగీ జ్వరం గర్భవతులు నుంచి శిశువులు కూడా సంక్రమించే అవకాశాలు ఉందన్నారు. ఇంటి పరిసరా ల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అయితే డెంగీ వ్యాధికి గురి కాకుండా దోమతెరలను వాడాలన్నారు. దీంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ అరుణ్ కిషోర్ సూపర్వైజర్ నాగజ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్, మురళీమోహన్, హెల్త్ అసిస్టెంట్ షణ్ముగనాథ్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

నిస్సహాయ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి తన తండ్రి అనారోగ్యం బారిన పడ్డారని పక్షవాతం వచ్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు జనసేన నాయకుల ద్వారా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుతకు తెలిపారు. స్పందించిన ఆమె పార్టీ తరపున రూ.15 వేలు, స్నేహితుల ద్వారా వచ్చిన రూ.16 వేలు మొత్తం 31 వేలును శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. వారు కోట వినుతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాలకు కృతజ్ఞతగా తిరంగా యాత్ర

విశాలాంధ్ర-వెంకటగిరి: ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున, మన వెంకటగిరి ప్రజలు సైతం తిరంగ యాత్ర నిర్వహించి మన సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతలు చేస్తున్నట్లు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఈ యాత్ర ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలు, సంఘాలు, వ్యాపారస్తులు, ప్రజలు కలిసి దేశ భద్రత దళాలకు గౌరవ వందనం చేస్తామని యాత్ర ప్రారంభ స్థలం కాశీపేట సుభాష్ చంద్రబోస్ బొమ్మ దగ్గర నుండి మొదలవుతుంది. కావున ఈ తిరంగ యాత్ర లో అన్ని వర్గాల వారు, అన్ని రాజకీయ పార్టీల వారు, సంఘాల నాయకులు, అధికారులు, వ్యాపారస్తులు, వెంకటగిరి పౌరులు అందరు భాగస్వాములు కావాలని కోరారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: తాడేపల్లి లోని వైఎస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తన నివాసంలో వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీని బలోపేతం చేయటం గురించి పలు విషయాలు చర్చించారు.

విద్యార్థులకు వేసవి ఆటవిడుపు

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థుల మనోవికాసం కోసం వేసవి సెలవులలో ఆటవిడుపు కోసం విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించడానికి సిఎస్ఐ క్రైస్తవ మందిరం వారు మండలంలోని కాంపాళ్యం గ్రామంలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రి అందిస్తూ రుచికరమైన భోజనం పిల్లలకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎస్ఐ మందిర దైవ సేవకులు ఆశీర్వాదం మాట్లాడుతూ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మద్రాస్ డయాసిస్ వారి ఆధ్వర్యంలో, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఐ.సి.ఎస్.ఎ సంస్థ డైరెక్టర్ డాక్టర్ మోజస్ మనోహర్ వారి సతీమణి విమల వారి సౌజన్యంతో అరిగిల కండ్రిగ గ్రామంలోని ఎస్టీ విద్యార్థులు, అరుంధతి వాడ విద్యార్థులు, కదూరు, మరదవాడ గ్రామాలకు చెందిన విద్యార్థులకు వి.బీ.సీ తరగతులు మూడు రోజులు పాటు నిర్వహించి వారికి ఆటపాటలు నేర్పించి వారిలో ప్రావీణ్యత పొందిన విద్యార్థులకు బహుమతులు అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. వారి చేతుల మీదుగా పేద విద్యార్థులు ఇద్దరికీ సుమారు రూ.30 వేలు విద్య ఆగిపోకుండా వారికి ఆర్థిక సహాయ పారితోషం అందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మోజస్ మనోహర్ మాట్లాడుతూ. వేసవి సెలవులలో విద్యార్థులు ఇంటి వద్ద ఉండడం వలన వారికి ఆటవిడుపు కింద ప్రత్యేక తరగతులు నిర్వహించి వారికి బహుమతులు సుమారు 100 మంది విద్యార్థులకు అందించామన్నారు. పేద ఇంటి బిడ్డలు ఉన్నతమైన చదువులకు వెళ్ళుటకు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతం విద్యార్థులు కష్టపడి ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని కోరారు. విద్యార్థులు క్రైస్తవ పాటలకు నృత్యాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.ఎస్.ఎ ఏపీ కోఆర్డినేటర్ విజయ్ కుమారి, ట్రైనర్స్ రవి, లేమివేలు, సిఎస్ఐ రెవరెండ్ కుమార్, సిఎస్ఐ లీడర్ పాస్టర్ డేవిడ్, పాస్టర్ భాస్కర్, పాస్టర్ ఏసుపాదం, పాస్టర్ లాజరస్, ఉపదేశకులు లూక, వేలూరు విల్సన్, ఆయా గ్రామాల క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

జాతీయ డెంగీ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు శుక్రవారం జాతీయ డెంగి దినోత్సవ సందర్భంగా పరిశీలించండి- శుభ్రం చేయండి- మూతలు పెట్టండి అనే నినాదంతో ఈ మూడు పద్ధతులు పాటించడం ద్వారా డెంగీను తరిమి కొట్టవచ్చునని వైద్యాధికారి డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ మురళీధర్ రెడ్డి మరియు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జాతీయ డెంగీ దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ మరియు ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా గ్రామాలలో డెంగీ జ్వరంపై పరిశీలించండి- శుభ్రం చేయండి- మూతలు పెట్టండి అనగా ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలో ఉన్నాయో లేవు పరిశీలించాలి, అటువంటి నీటి నిల్వలను శుభ్రం చేయాలి లేదా తొలగించాలి, మీరు నిల్వ ఉండే తొట్టిలు డబ్బాలు వంటి వాటిలపై మూతలు ఉంచాలి. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు. దోమల ద్వారా మలేరియా ఫైలేరియా డెంగీ చికెన్ గున్యా మెదడువాపు జికా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. డెంగ్యూ అనేది వైరల్ జ్వరము ఇవి ఎడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాపిస్తుంది ముఖ్యంగా పగటిపూట కుట్టే దోమ. ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరం తలనొప్పి కంటే, వెనుక భాగంలో నొప్పి కండరాల నొప్పులు జుట్టు ఊడిపోవడం చర్మం పై గుండ్రకి ఎర్రని మచ్చలు మొదలైనవి డెంగు లక్షణాలు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీరు నిల్వ లేకుండా చూసుకుని డెంగ్యూ దోమ ఉత్పత్తిని అరికట్టడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశాలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా చక్రస్నానం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు కరణాల వీధిలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం చక్రస్నానం, వేద పండితులు శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు వసంతోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయ దాతలగా తూపిలి రామారావు, రాజేశ్వరి శ్రీనివాసులు, పద్మజ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

శాస్త్రోక్తంగా సంకటహర చతుర్ధశి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన అంజి అంజి వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్ధశి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం చేశారు. ధూపదీప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ పూజల్లో పలువురు భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంటు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల బూత్‌ల ఏర్పాటుపై రాజకీయ పార్టీలతో సమీక్ష

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్వో రాము అధ్యక్షతన శుక్రవారం పట్టణ పరిధిలో ఎన్నికల బూతులు ఏర్పాటుపై రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో రాజకీయ పార్టీ నాయకుల సలహాలు సూచనలు ఎమ్మార్వో రాము స్వీకరించడం జరిగింది.

మోడల్ స్కూలులో ప్రవేశాలకు మే 22 చివరి తేదీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి మోడల్స్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గాను ఎంపీసీ,బైపిసి, సిఇసి,ఎం ఇ సి సబ్జెక్టులలో ప్రవేశాల కొరకు ఈనెల 22వ తారీకు చివరి తేదీ అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టిఎస్ అనిత పత్రిక ముఖంగా తెలియజేస్తున్నారు. కాల వ్యవధి ముగిసిన తరువాత ఈ కాలేజీ నందు చేరడానికి దరఖాస్తులు స్వీకరించబడవని తెలియజేశారు. మండల కేంద్రంలో ఈ మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ మీడియంలో ఉత్తీర్ణతా 100 శాతంగా ఉన్నది. ఈ స్కూల్లో విద్యను అభ్యసించిన అనేకమంది విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంతో వ్యయ ప్రయాసలతో ప్రవేశపెట్టినటువంటి ఈ స్కూళ్లలో మంచి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతోంది.క్రమశిక్షణతో అంకిత భావంతో పనిచేయడం వలన ఈ స్కూల్లోని పిల్లలకు ఉత్తీర్ణత శాతం అధికంగా ఉన్నది. హంగులు ఆర్భాటాలు లేక విద్యను అందిస్తున్న ఈ విద్యాసంస్థలో విద్యను అభ్యసించదలచిన చేరవచ్చును. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా పోటీ చేస్తున్న గురుకుల పాఠశాల మరియు మోడల్ స్కూల్ లలో విద్యను అభ్యసించి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందడం శ్రేయస్కరము ప్రైవేటు కళాశాలలో చేరేటప్పుడు బాగున్న ఖర్చులను తట్టుకునే స్థితిలో మండల ప్రజలు ఉన్నారా అనే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అధిక ఫీజులు చెల్లించుకునే స్తోమత లేని వారు ఈ స్కూళ్లలో చేరి విద్యను అభ్యసించినట్లయితే జవాబు దారితనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన గొప్ప ఆశయం కలిగిన వ్యక్తులు అవుతారు. ప్రభుత్వ పాఠశాలలలో 100 శాతం విద్యార్థులు చేరే విధంగా సంబంధిత శాఖ వారు చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు అనేక విధాల మభ్యపెట్టి విద్యార్థులను తమ విద్యాసంస్థలలో చేర్పించుకునే విధంగా పబ్లిసిటీలో మునిగి తేలుతున్నారు.

నీటిపారుదల శాఖ మంత్రిని కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-పుంగనూరు: జిల్లాలోని పలమనేరు నియోజకవర్గం వీకోట పర్యటనలో భాగంగా పుంగనూరు మీదుగా వెళుతున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడును పుంగునూరు టిడిపి నేత మధు రాయల్ తన అనుచరులతో కలిసి శుక్రవారం రోజున కలవడం జరిగింది. అనంతరం పట్టణ పరిధిలోని రాయల్ చెరువు సుబ్బమ్మ చెరువులో ఉన్న జంగిల్ తొలగించాలని కోరారు.

పంచాయతీలకు సర్‌ఛార్జి, స్టాంప్ డ్యూటీ నిధులు మంజూరు చేయండి

తిరుపతి రూరల్ సర్పంచుల డిమాండ్

నిధులు విడుదలకు జిల్లా రిజిస్ట్రార్ ఉత్తర్వులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: గ్రామ పంచాయతీలకు రిజిస్ట్రార్ ఆఫీస్ నుండి రావలసిన సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ నిధులు బకాయిలను వెంటనే విడుదల చేయాలని తిరుపతి రూరల్ మండలం సర్పంచులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తిరుపతి తుడా కార్యాలయం ఎదురుగా ఉన్న జిల్లా రిజిస్టర్ జి.శ్రీరామ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయి నగర్ సర్పంచ్ డివి రమణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు సుమారు ఒక సంవత్సరం పైగా రావాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తమ పంచాయతీలలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యంగా త్రాగునీరు, శానిటేషన్ సమస్యల పరిష్కారానికి, కార్మికులకు జీతభత్యాలకు ఇవ్వడానికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు సర్ చార్జీ స్టాంపు డ్యూటీ నిధులను తక్షణం మంజూరు చేయాలని కోరారు. తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన జిల్లా రిజిస్టర్ జి.శ్రీరామ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చారని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా తమతో నిధులు విడుదల గురించి చర్చించారన్నారు. ఒక వారంలోగా పంచాయతీలకు రావలసిన నిధులు విడుదల చేస్తామని ఆమె ఇచ్చారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తిరుపతి రూరల్ సబ్ రిజిస్టర్ ను ఆదేశించారు.అనంతరం ఇదే విషయంగా జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవికి కూడా వినతి పత్రం సమర్పించారు.వెంటనే తగు చర్యలు తీసుకుంటామని డిపిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ సర్పంచ్ డి.వి.రమణతో పాటు లింగేశ్వర్ నగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, అవిలాల సర్పంచ్ సి.వి.రమణ, ఓటేరు సర్పంచ్ లక్ష్మీరాజు, బ్రాహ్మణపట్టు సుబ్రహ్మణ్యం రెడ్డి, రామానుజపల్లి సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవనం

విశాలాంధ్ర-రామకుప్పం: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్యాధికారిణి పూజిత అన్నారు. శుక్రవారం ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా తమ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని విజలాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటే ఖచ్చితంగా తమ ఇంటి పరిసరాలాను పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలని దోమలను నివారించేందుకు ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వ లేకుండా శుభ్రపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు మరియు చంద్రామణి రోజారాణి ప్రభావతి. ప్రమీళ కృష్ణ వేణి మరియు ఎఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనంపై స్వామివారు

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం తుమ్మూరు గ్రామంలో వెలసిఉన్న శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కరిమాణిక్య స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం చంద్రప్రభ వాహనంపై స్వామి వారి ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషముగా విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడంతోపాటు స్వామి ఊరేగింపులో గోవిందా నామ స్మరణతో మారుమోగాయి అదేవిధంగా ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్వామివారు తిరిగే వీధులలో భజనలు, కోలాటాలు, చెక్క భజనలు కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్స్పెక్టర్ హరి, తుమ్మూరు పెద్దలు, కామిరెడ్డి మోహన్ రెడ్డి, కామిరెడ్డి రామకృష్ణారెడ్డి, తుమ్మూరు యువత, టీటీడీ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి షెడ్డు కూలి మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో గురువారం రాత్రి గాలితో కూడిన వర్షం వలన ఒక మహిళకు తీవ్ర గాయాలు అయినవి. వివరాలలోకి వెళితే బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ చెలగాని పల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గాలివానకు రమణారెడ్డి ఆవుల షెడ్డు ధ్వంసం అయినది. ఆ పక్కనే ఉన్న ఆవుల షెడ్డులో నిద్రిస్తున్న ప్రమీల ఇంటిపై సిమెంటు రేకుల పైకప్పు పడడంతో మహిళ తలకు తీవ్ర గాయాలు అయినవి. ఈమెను హుటాహుటిన తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగినది.

మండలంలో పర్యటించిన మంత్రి నిమ్మల

విశాలాంధ్ర-వి.కోట: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం సాయంత్రం మండలంలో పర్యటించారు. మండలం మీదుగా వెళ్తున్న హంద్రీనీవా కాలువ పనులను దాసార్లపల్లికి గ్రామం వద్ద పరిశీలించారు. హంద్రీనీవా సుజల స్రవంతి పుంగనూరు, నుండి కప్పం వరకు పనులను జూన్ 15 లోపు పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం కుప్పం బయలుదేరి వెళ్లారు కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, రాంబాబు తో పాటు ఇరిగేషన్ మరియు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్లు పంపిణీ

విశాలాంధ్ర-పాకాల: పాకాల కోర్టు నందు శుక్రవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి బంగారుపాళ్యం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వసు నామ సంవత్సరం ఉగాది క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుస్వామి నాయుడు లు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానంగా రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందని అన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రవీణ్, గౌరీ శంకర్ రాజు, సుబ్రమణ్యం రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రమోహన్, కోర్టు సిబ్బంది తోపాటు త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షులు, సభ్యులు బాలాజీ పాకాల మాధవ రెడ్డి, నాగరాజ ఆచారి లు పాల్గొన్నారు.

పూతలపట్టు ఐరాల మండలాల టిడిపి అధ్యక్షులుగా దొరబాబు చౌదరి హరిబాబు నాయుడు ఏకగ్రీవం

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూతలపట్టు ఐరాల మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల ఎన్నిక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కే.మురళీమోహన్ అధ్యక్షత వహించారు. పూతలపట్టు నియోజవర్గ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో పూతలపట్టు మండల అధ్యక్షులుగా మూడవసారి దొరబాబు చౌదరి మరియు ఐరాల మండల అధ్యక్షులుగా గంగారపు హరిబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భముగా నూతన అధ్యక్షులు దొరబాబు చౌదరి గంగారపు హరిబాబు నాయుడు లను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మండల స్థాయిలో నూతన నాయకత్వం కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజల సమస్యలపై గళమెత్తి పార్టీపట్ల ఉన్న విశ్వాసాన్ని మరింతగా బలపరచాలన్నారు. గత ఎన్నికల స్వయంవరం పార్టీ తరపున వీరు చేసిన కృషి మర్చిపోలేనిదని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు కార్యకర్తలకు మద్దతుగా నిలిచిన తీరును ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని. పూతలపట్టు నియోజవర్గాన్ని తెలుగుదేశం పార్టీ కంచుకోటగా తీర్చిదిద్దాలని మన ఆశయంగా కార్యకర్తలను ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. నాయకత్వం మార్పులతో కొత్త ఉత్సాహము నింపుకొని పార్టీకి ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింతగా పెంచేలా పనిచేయాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సి.ఐ సంజయ్ కుమార్ ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తనపల్లి సమీపంలో గల శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఎన్.సి.సి. విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు మీద వెళ్లే ద్విచక్ర వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్‌పై ఎలా అవగాహన కల్పించాలో వివరించారు. తిరుపతి జిల్లాకు ఇతర ప్రాంతాల నుండి 500 మంది ఎన్.సి.సి. విద్యార్థిని, విద్యార్థులకు శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పది రోజులుగా ఎన్.సి.సి.క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది మరియు ఎన్.సి.సి. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొజ్జల చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో తాగుటి సమస్య పరిష్కారం అయినట్లు టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో చాలా కాలంగా తాగునీటి సమస్య ఉందన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో ఆయన సమస్య పరిష్కరించాలని పురపాలక డీఈ సంజయ్ కుమార్ ను ఆదేశించారన్నారు. దీంతో డీఈ, వాటర్ సప్లై సిబ్బంది సుధాకర్, సచివాలయ సిబ్బంది మౌనిక, గురు ప్రసాద్, పద్మనాభం రెడ్డి, ఫిట్టర్ గురవయ్య, రసూల్ లు ఎన్టీఆర్ నగర్ పైప్ లైన్ మొత్తాన్ని పూర్తిగా పరిశీలించి నీటి సమస్య లేకుండా పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వార్డు కార్యకర్తలు పూల సురేష్, మంగమ్మ, అబ్దుల్లా, రమేష్, బీజేపీ నాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ ఆలయ నిర్మాణానికి రూ.60 వేలు విరాళం

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని బండ్లపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడుతున్న బోయకొండ గంగమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీ హరిహర హను మదేశ్వర అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బోయకొండ మాజీ చైర్మన్ టిడిపి నాయకులు ఎస్మే వెంకటరమణారెడ్డి 60 వేల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా ఆయన ప్రధాన అనుచరులు టిడిపి టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి మనోహర్ ఆ నగదు మొత్తాన్ని గ్రామస్తులకు శుక్రవారం రోజున అందించడం జరిగింది ఆలయ నిర్మాణానికి సాయం అందించినందుకు గ్రామస్తులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

అన్నపూర్ణ దేవి విగ్రహం పునఃప్రతిష్ట

విశాలాంధ్ర-వెంకటగిరి: బంగారు పేట బీసీ కాలనీ నందు ఇటీవల తొలగించినటువంటి శ్రీ కాశీ పురాధీశ్వరి, శ్రీ అన్నపూర్ణమ్మ దేవి విగ్రహనికి శుక్రవారం అభిషేకాలు, పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని వెంకటగిరి స్వామి వివేకానంద యువసైన్యం వ్యవస్థాపకుడు ప్రకృతి కుమార్ పంపిణీ చేశారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులు ఆధారంగా అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ అన్నారు. సామాజిక చట్టంతో పాటు దైవ చట్టం కూడా ఉంటుందని ప్రకృతి కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గోవిందధామం, ఎంపీడీవో భవన నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న రెవెన్యూ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తో కలిసి ఎంఎల్ఏ పులివర్తి నాని శుక్రవారం పరిశీలించారు. గోవిందధామంలో జరుగుతున్న పనులను పరిశీలించి నాని కాంట్రాక్టర్ కు పలు సూచనలు సలహాలు చేశారు. జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతలో రాజీ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఎంఎల్ఏ నాని ఆదేశించారు. ప్రజలు వివిధ సమస్యలతో సమర్పించిన అర్జీలను కలెక్టర్ మరియు ఎమ్మెల్యే స్వీకరించారు. తొండవాడ స్వర్ణముఖి వంతెన వరుసగా నీటిలో మునిగిపోవడం వల్ల ప్రధాన రహదారి మూసుకుపోతోంది. అలాగే, పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై చంద్రగిరి మరియు పాకాల మండలాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఐతేపల్లి వద్ద వంతెనలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల వంతెనలు కూలిపోవడంతో స్వర్ణముఖి నదిపై తన పల్లి, చిగురువాడ,తిరుచానూరు కూలిన వంతెనలు మంజూరు చేయాలని, చంద్రగిరి పాకాల మధ్యలో, రంగంపేటలో, దామలచెరువులో మొత్తం మూడు 108 లు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నారు. వారికి సొంత ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేసినట్లు, అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ విద్యాలయం ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని కాటిపేరి పంచాయతీ శుక్రవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటన..ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఫైర్..జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల రక్తం తాగాడు..మంత్రి రాంప్రసాద్ రెడ్డి.పేదలను కష్టాలకు గురిచేసి అక్రమ కేసులు బనాయించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి..రైతులు,కార్మికుల ఉసురు తగిలి ప్రభుత్వం నుంచి వైదొలిగారు..మంత్రి రాంప్రసాద్ రెడ్డి..

చంద్రగిరిలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం

ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఎమ్మెల్యే గారు,జిల్లా కలెక్టర్ గారు చంద్రగిరి పట్టణంలో కొనసాగుతున్న ,జరగాల్సిన ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఈ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. నియోజకవర్గంలోని 6 మండలాల్లో జరుగుతున్న అభివృద్ధిపై అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని ఎంఎల్ఏ నాని కలెక్టర్‌ను కోరారు. అవసరమైన నిధుల వివరాలను తెలియజేస్తే పరిధిని బట్టి మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతలో రాజీ లేకుండా వేగంగా పూర్తిచేయాలని వారు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరులో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - చిత్తూరు: ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తిచేసి ఉగ్రవాదులను మట్టుపెట్టిన భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలుపుతూ చిత్తూరులో శుక్రవారం సాయంత్రం తిరంగా ర్యాలీ నిర్వహించారు. చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద నుండి ఎమ్మెస్సార్ సర్కిల్, పొన్నియమ్మన్ గుడి, కోర్టు గాంధీ రోడ్డు మీదుగా తిరిగి గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,బీజేపీ,జనసేన కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, నగర ప్రముఖులు. స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు నగర ప్రజలు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్. జి.రంగా విశ్వ విద్యాలయంచే

రూ.2.74 కోట్లతో నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఆచార్య ఎన్. జి.రంగా విశ్వ విద్యాలయం వారిచే రూ.2.74 కోట్లతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనంనకు ప్రారంభోత్సవం చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పుంగనూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంఛార్జీవర్యులు చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కాటిపేరి పంచాయితీ అగస్తి గానిపల్లిలో ఆచార్య ఎన్. జి.రంగా విశ్వ విద్యాలయం, తిరుపతి వారిచే 58 ఎకరాలలో రూ.2.74 కోట్లతో నూతనం గా నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం నకు ప్రారంభోత్సవం చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పుంగనూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంఛార్జీవర్యులు చల్లా రామచంద్రారెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆచార్య ఎన్. జి.రంగా విశ్వ విద్యాలయం,తిరుపతి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.సుమతి,డైరెక్టర్ అవ్ రీసెర్చ్ డా.సత్య నారాయణ,పుంగనూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, పలమనేరు ఆర్‌డిఓ భవానీ, తహ సిల్దార్ హనుమంత్ నాయక్,ఎంపిడిఓ లీలా మాధవి,నాయకులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

చిత్తూరు ఆర్టీసి డిపోలో మాక్ డ్రిల్

విశాలాంధ్ర-చిత్తూరు: భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా పోలీస్, అగ్ని మాపక, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులు శుక్రవారం చిత్తూరు ఆర్టీసి రెండవడిపోలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్కర పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, క్షతగాత్రులకు వీలైనంత తొందరగా వైద్య సహాయం అందించడం, ఇతర చర్యల పై పోలీస్, అగ్నిమాపక, వైద్య శాఖ ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసే విధానంను అధికారులు ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ చుట్టు పక్కల ప్రదేశాలలో అనుమానించ దగ్గ వ్యక్తులు, వస్తువులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు అడిషనల్ ఎస్పి శివానంద కిశోర్, ఆర్డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ, డిఎంఅండ్ హెచ్ఓ సంధ్యారాణి, జిల్లా అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి, చిత్తూరు ఆర్టిసి రెండవ డిపో మేనేజర్ దీప్తి సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

అధికారుల పనితీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం శుక్రవారం వాడివేడిగా జరిగింది. ఎన్ని సార్లు చెప్పినా అధికారుల పనితీరు బాగలేదంటూ ప్రజాప్రతినిధులు సభా అధ్యక్షుల ముందు ఆందోళనకు దిగారు. విద్యుత్, వ్యవసాయం, వైద్య, విద్యాశాఖ అధికారుల పనితీరు బాగలేదంటూ అధికారులను నిలదీశారు. ముఖ్యంగా 84 రోజుల తరువాత ఏర్పాటు చేసిన ఈ సర్వసభ్య సమావేశంలో అధికారులు పురోగతి ఏమి లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దువ్వూరు సుజాతమ్మ, మండల ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, తహశీల్దారు శైలకుమారి, ఎంపిడీవో గోవర్ధనా, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారగానే అటకెక్కిన విద్యారంగం..

ప్రభుత్వం మారగానే విద్యారంగం అటకెక్కిందని అక్కరపాక గ్రామ సర్పంచ్ కామిరెడ్డి ప్రభాకర్ అన్నారు. 1945 కి ముందు పేదవాడి చదువు కోసం ఎన్ని తిప్పలు పడ్డాడో ప్రస్తుతం గ్రామాల్లోని నిరుపేదలు చదువు కోసం తిప్పలు పడుతున్నారు. పాఠశాలలు విలీనం ద్వారా గిరిజనలు, దళితులు, పేదవారు వేరొక దగ్గరలో ఉన్న పాఠశాలకు వెళ్లలేక బడిబాట మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఈ పాఠశాలలు విలీనం ద్వారా ప్రైవేటు పాఠశాలకు లబ్ది చేకూరుతుందన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ఉన్న పాఠశాలలను మరొక పాఠశాలకు కలిపే ప్రక్రియ చేసినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల నిర్ణయాలు తీసుకోకుండా అధికారులు చేయడం చాలా దారుణమన్నారు.

అధికారులు పనితీరును మార్చుకోవాలి..

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని నెల్లూరుపల్లి సర్పంచ్ గోపిరెడ్డి అన్నారు. కాని డీవి సత్రం మండలంలోని అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తిన విధంగా వ్యవహిరిస్తున్నారని, ఇది పద్ధతి కాదు పనితీరు మార్చుకోవాలన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. వీరితోపాటు సర్పంచ్‌లు మురళికృష్ణా రెడ్డి, ప్రసాద్‌నాయుడు, మధుసూధన్ రెడ్డి ఉన్నారు.

కేసీపేటలో గ్రామ కంఠం భూమి కబ్జా..!

- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం కూపుచంద్ర పేటలో గ్రామ కంఠం భూమిని టీడీపికి చెందిన ఓ మహిళ దౌర్జన్యంగా ఆక్రమించి గోడ నిర్మాణం చేపట్టారు.గ్రామస్తులు ఆ స్థలంలో వినాయకుని ఆలయం నిర్మించాలని కేటాయించినప్పటికీ ఆ స్థలాన్ని కబ్జా చేసి పట్ట పగలు గోడ నిర్మాణం పూర్తి చేయడంతో గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.అధికారుల నుంచి ఏలాంటి స్పందన లేక పోవడంతో గ్రామస్తులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.కేసీపేట గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబరు 260లో సుమారు రూ.30లక్షలు విలువైన గ్రామ కంఠం భూమిని అదే గ్రామానికి చెందిన ఓ మహిళ కబ్జా చేసి ఏకంగా ప్రహరీ నిర్మాణం చేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తరతరాలుగా కాపాడుకుంటూ వచ్చిన భూమిని అడ్డగోలుగా కాజేసిన ఆమెపై చర్యలు తీసుకుని గోడను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.గతంలో రచ్చబండ ఉన్న ఆ ప్రాంతంలో అతిపెద్ద రావిచెట్టు కూడా ఉండేదని,ఆ చెట్టు మొదలల్లో యాసిడ్ పోసి చంపేశారని,ఆ తరువాత క్రమంగా అక్కడ వున్న రచ్చబండను తొలగించారని,ఇప్పుడు ఆ స్థలాన్ని కబ్జా చేసి గోడ కడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వినాయకుని ఆలయ నిర్మాణంకు కేటాయించిన స్థలంను ఆక్రమించి గోడ కట్టడంపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.అయినా సరే గోడ నిర్మాణం పూర్తయ్యేంత వరకు అధికారులు ఎవ్వరు అటువైపు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 24 గంటల్లో ఆ గోడను తొలగించకుంటే తామే తొలగిస్తామని,ఆ తరువాత జరిగే పరిణామాలకు రెవెన్యూ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గ్రామస్తులు హెచ్చరిక చేస్తున్నారు.అంతేకాకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపట్టి సంబంధిత అధికారులు,ఆక్రమణ దారులపై చర్యలు తీసుకునేంత వరకు పోరాడుతామని వెల్లడించారు.